గోదావరిఖని : మాట్లాడుతున్న రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ

కోల్‌సిటీ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌కు మద్దతు ప్రకటిస్తున్నముస్లిం మహిళలు

బీఆర్ఎస్‌తోనే మైనార్టీల సంక్షేమం

రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ

గోదావరిఖని, నవంబర్ 22 : ముస్లిం మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీ బృందావన్ గార్డెన్స్‌లో బుధవారం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి హోంమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. షాదీ ముబారక్‌తో నిరుపేద ఆడపిల్లల వివాహానికి చేయూత అందిస్తున్నారని తెలిపారు. మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి నిరక్షరాస్యతను రూపుమాపుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ 50 ఏళ్లు పాలించినా ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారని వివరించారు. రామగుండం నియోజక వర్గాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ముస్లిం మైనార్టీలతో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రామగుండం ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్ రావు, డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, నాయకు లు కౌశిక హరి, మూల విజయారెడ్డి, నగర పాలక కో-ఆప్షన్ తస్లీం భాను, రఫిక్, నాయకులు పీటీ స్వామి, జాహె ద్ బేగ్, గౌస్ పాషా, సలీం, హమీద్, ముస్లిం నాయకులు జలీలొద్దీన్, జమీల్, నసీమ్, హఫీజ్ పాల్గొన్నారు. గంగానగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు రఫీ, రహీం మీర్జా, ఫయాజ్, సుల్తాన్, సద్దాం, హుస్సేన్, మహబూబ్ చాంద్ బీఆర్ఎస్‌లో చేరారు.

బీఆర్ఎస్ అభ్యర్థికే మద్దతు : మైనార్టీ మహిళ ల నిర్ణయం

కోల్‌సిటీ, నవంబర్ 22: ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు తమ మద్దతు అని ముస్లిం మహిళలు స్పష్టం చేశారు. రామగుండం నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యురాలు తస్లీమా భాను ఆధ్వర్యంలో నగరంలోని దాదాపు 700 మంది ముస్లిం మహిళలు మూకుమ్మడిగా ఈ నిర్ణయం తీసుకుని మద్దతు ప్రకటించారు. రామగుండం నియోజక వర్గంలో ముస్లింల అభ్యున్నతికి ఎమ్మెల్యే చందర్ ఎంతగానో కృషి చేశార న్నారు. నియోజక వర్గంలో మసీదుల అభివృద్ధికి తోడ్పాటు అందించడమే గాకుండా తమ సంక్షేమానికి అండగా ఉంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో నైమా, సన, సాలెహా, పర్దానా, ఫిర్దోస్, సాజిదా, దైవనీసా, పెద్ద సంఖ్యలో ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

హోంమంత్రి మహమూద్ అలీ వాహనం తనిఖీ

పాలకుర్తి, నవంబర్22: బసంత్‌నగర్ టోల్‌ప్లాజా వద్ద గల ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద హోంమంత్రి మహమూద్ అలీ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి నుంచి గోదావరిఖనికి వెళ్తు న్న హోంమంత్రి కాన్వాయ్‌ని టోల్‌ప్లాజా వద్ద పోలీసులు ఆపారు. హోంమంత్రి వారికి పూర్తిగా సహకరించారు.

ఇంటి నుంచి ఓటింగ్ ప్రారంభం

జ్యోతినగర్, నవంబర్ 22: 80 పైబడిన వృద్ధులు, వికలాంగులు 12డీ విధానం ద్వారా తమ ఇండ్ల నుంచి ఓటు హక్కు వినియోగించేందుకు నూతనంగా కల్పించిన ఇంటి నుంచి ఓటింగ్ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. నర్రశాలపల్లితో పాటు పలు ప్రాంతాల్లో ఈ పక్రియను రామగుండం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జే అరుణశ్రీ పరిశీలించి మాట్లాడారు. ఈ పోలింగ్‌లో ఓటరు ఓటు రహస్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, పూర్తి స్థాయిలో వీడియో రికార్డు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం నియోజకవర్గంలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే వారు 331మంది ఓటర్లకు గాను 24 ఎన్నికల బృందాలను ఏర్పాటు చేసి ఇంటి నుంచి ఓటు హక్కును సేక రిస్తున్నట్లు ఆర్వో వివరించారు.

గంజాయి విక్రేత అరెస్ట్

జ్యోతినగర్, నవంబర్ 22: ఒడిశా నుంచి గంజాయి తరలిస్తున్న గోబింద తరైను రామగుండం పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎన్టీపీసీలోని రామగుండం సీఐ సర్కిల్ కార్యాలయంలో రామగుండం సీఐ చంద్రశేఖర్‌గౌడ్ అరెస్ట్ వివరాలను బుధవారం వెల్లడించారు. ఎస్ఐ బీ వెంకటస్వామి పెట్రోలింగ్ చేస్తుండగా మంగళవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలోని ఫేమస్ హోటల్ వద్ద నిందితుడు అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులను చూసి పారిపోతున్న క్రమంలో అతడిని పట్టుకొని తనిఖీ చేశారు. రూ. 2. 50లక్షల ఖరీదు చేసే గంజాయి అతని వద్ద లభించిందన్నారు. గంజాయి స్వాధీనంతో నిందితుడిని అదుపులోకి తీసుకోని విచారించామని చెప్పారు. ఒడిశాలోని గంజాం జిల్లా అతిపూర్ వాసి గోబింద తరైగా నిర్ధారించినట్లు తెలిపారు. రామగుండం తహసీల్దార్ సమక్షంలో పంచనామా చేసి కేసునమోదు చేసి కోర్టుకు తరలించినట్లు సీఐ వివరించారు. నిందితుడిని పట్టుకున్న ఎస్ఐ వెంకటస్వామి, కానిస్టేబుల్ అనిల్‌కుమార్‌ను సీఐ అభినందించి రివార్డు అందజేశారు. యువత మత్తుకు బానిసై అనారోగ్యం బారిన పడకూడదని, వ్యసనాలకు దూరంగా ఉండాలని సీఐ చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలన్నారు.

ఆడబిడ్డల కన్నీళ్లు తుడిచిన ఆత్మబంధువు చందర్

కోల్‌సిటీ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కూతురు ఉజ్వల

కోల్‌సిటీ, నవంబర్ 22: ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకు నాలుగేళ్లలో ఎంతోమంది ఆడబిడ్డల కన్నీళ్లు తుడిచాడు.. విజయమ్మ ట్రస్టు ద్వారా నిరుపేద యువతులకు దగ్గరుండి సామూహిక వివాహాలు జరిపించాడు..కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలిచాడు.. ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన కోరుకంటి చందర్‌ను ఈ ఎన్నికల్లో మరోసారి ఆదరించి అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ కుమార్తె ఉజ్వల కోరారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం మహిళా కార్పొరేటర్లు, మహిళలతో సమావేశమయ్యారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఆడబిడ్డ కారు గుర్తుకు ఓటు వేయడంతో మరో ముగ్గురితో వేయించాలని కోరారు. నియోజక వర్గంలోని ప్రతి ఆడబిడ్డకు అన్నగా, కొడుకుగా 24 గంటలు పరితపించిన నాయకుడిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, మహిళా కార్పొరేటర్లు జనగామ కవిత, తస్లీం భాను, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో మహిళ ల చేరిక

జ్యోతినగర్, నవంబర్ 22: ఎన్టీపీసీ పట్టణం నాలుగో డివిజన్‌కు చెందిన పలువురు మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ కుమార్తె ఉజ్వల కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లోని చేరిన వారిలో సుగుణ, నీలిమ, శారద, లక్ష్మీ, సుశీల, పుష్పలత, నీరజ, స్వరూప, సుశీల, కృష్ణ, వాజీదా ఉన్నారు. నాయకులు సాగర్‌రావు, రాజమణి ఉన్నారు

రైల్వే డిపోలో బీఆర్ఎస్ ప్రచారం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌ను గెలిపించాలని కోరుతూ రామగుండం రైల్వే స్టేషన్ డిపోలో 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. రైల్వే షెడ్, రైల్వే కాలనీల్లో సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను అందజేసి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ నాయకులు షేక్ బాబుమియా, అల్లి గణేశ్, ఇంతియాజ్, లక్ష్మణ్, శ్రీను, చాంద్ పాష, సారయ్య, శ్రీను, కుమారస్వామి, మల్లేశ్, రాకేశ్, సాయికుమార్, జస్వంత్, మల్లేశ్ ఉన్నారు.

జ్యోతినగర్ : రైల్వే షెడ్‌లో కార్మికులను ఓటును అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ సతీశ్‌కుమార్

విద్యుత్ కేంద్రంలో గార్వీ షరీఫ్

జ్యోతినగర్(రామగుండం), నవంబర్ 22: రామగుండంలోని బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ముస్లిం ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో బుధవారం గార్వీషరీఫ్ నిర్వహించారు. ఎస్ఈ విజేందర్ సమక్షంలో ముస్లిం మతగురువు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విద్యుత్ ప్లాంటు ఎలాంటి అడ్డుంకులు లేకుండా ముందుకుసాగాలని ప్రార్థించారు. అనంతరం అన్నదానం జరిగింది. కార్యక్రమంలో విద్యుత్ కేంద్రం డివిజన్ ఇంజినీరులు కె శ్రీనివాసరావు, డీ శంకరయ్య, బాలకృష్ణన్, సత్యశ్రీనివాస్, ఏఈఈలు శశికాంత్ సింగ్, బాషా, రహీంఖాన్, ఏఈలు ఎల్ అంబరీష్, ఖాషా, నాయకులు గుర్రం కుమారస్వామి, బొడ్డు యాదగిరి, గుర్రాల నర్సింహులు, ఎండీ సలీం, అబ్దుల్ తఖీ, అబ్దుల్ నజ్మీ, జాహంగీర్ అహ్మద్, ముస్లిం ఎంప్లాయిస్ నుంచి యునుస్, ఎస్‌డీ ఆరీఫ్, సిద్దిఖ్, అయూబ్‌ఖాన్, మోయిన్‌ఖాన్, అఫ్రఫ్, నయీం, రహీం, అహ్మద్‌జాన్, ఇస్మాయిల్‌పాషా, సయ్యద్ సమియుద్దీన్, మోసిన్ ఉన్నారు.

పాలకుర్తిలో మహిళ లతో కలిసి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ కౌశికలత

బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

పాలకుర్తి, నవంబర్22: పాలకుర్తి మండల కేంద్రంతోపాటు, ఈసాలతక్కళ్లపల్లి, కుక్కల గూడూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ముమ్మరంగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరి, కౌశికలత దంపతులు ఈసాలతక్కళ్లపల్లి, పాలకుర్తి మండల కేంద్రంలో మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈనెల 30న జరుగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ ఎర్రంస్వామి, సర్పంచ్ దుర్గం జగన్,బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు మాదాసు అరవింద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

అభివృద్ధి చేసిన వారికి మరో అవకాశం ఇవ్వండి

ముత్తారం, నవంబర్ 22: ఒకసారి అవకాశం ఇస్తే నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని, ఇంకో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. పారుపల్లి, అడవిశ్రీరాంపూర్‌లో బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. ముత్తారం మండలం అంటే తనకు సెంటిమెంట్ అని, ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటువేయాలని పుట్ట మధు కోరారు. ఖమ్మంపల్లి ఎంపీటీసీ అల్లం తిరుపతి, మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీశైలం, గ్రామశాఖ అధ్యక్షుడు అల్లం దినేశ్ అధ్వర్యంలో 20 మంది బీఆర్ఎస్‌లో చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపీపీ జక్కుల ముత్యయ్య, జడ్పీటీసీ చెల్కల స్వర్ణత అశోక్, వైస్ ఎంపీపీ సుదాడి రశుంుదర్ రావు, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజీరెడ్డి, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు పాల్గొన్నారు.